# పెద్దపులి

"ఊర్వశి"



చిక్కని చీకటి. చుక్కల వెలుగే శరణ్యం. ఆ చుక్కల వెలుగు దట్టంగా వ్యాపించి ఉన్న చెట్ల క్రింద వ్యాపించి క్రిందకు చేరని చోట, పులివాతపడిన బ్రతె కళేబరానికి సుమారు నూరు అడుగుల దూరంలో ఉన్న గుగ్గిలం చెట్టు కొమ్మల మధ్య ముణుకులమీద రైఫిల్ సుంచుకొని, చెట్టుకు చేరగిలాపడి ఆ''నిశి''లో కూర్చున్నాను. 'నా, నిరీక్షణ శార్దూలరాజం కోసం.' ఈ శార్దూలం కోసం నిరీక్షించటంలో నేను గడుపుతున్నది రెండవ రాత్రి.

ఉన్న 'పెద్దపులి' వెనుక రైఫిల్ పట్టుకుని ఫొటో తీయించుకునే హక్కు నాకియ్యి అని అడిగితే కాదనగలనా?– ఏ నాటికీ కాదనలేను ఆ ఫొటోను చూపించి తెచ్చుకున్న గర్వంతో ఎవరిముందు నిలబడగలడో ఆమె కోసమైనా నేను ఈ పనిని చేయక తప్పదు కాని సుజాత మాత్రం నమ్ముతుందని అనుకోను అయి వప్పటికి సుజాతకోసం ఈకీర్తిని ధారాదత్తం చేయక తప్పదు సుజాతే దూరమై పోయిన తరువాత ఈ కీర్తిమాత్రం నాకెందుకు? అతనికే ఇచ్చేస్తాను. ఇక నేను పులికోసం నిరీక్షించ నవసరంలేదు. చెట్టు దిగి రెస్టుహౌసుకు చేరుకుంటాను కాని అనుకున్నంత వేగంగా నేను చెట్టును దిగే ప్రయత్నాన్ని దేవినీ చేయలేదు ఆ పనిని చేయటం ఏమాత్రం క్షేమకరం కాదని నాకు తెలును.

అయిదారు సంవత్సరాల క్రితం నేను నైనిటాల్ ప్రాంతంలో, కోసీనది తీరంలో, పాల్‌గార్, చంపావతి అడవులలో, బస్తర్‌లో ఎన్నో రాత్రులు, కొండల నడుమ చెట్లమీద, ఇసుక పర్రలమీద ఏకాకిగా నే గడిపిన రోజులు

బహుశా ఈ రాత్రే చివరి రాత్రి కావచ్చు లేదా క్రిందటి రోజు రాత్రి మాదిరిగానే ఏ మార్పూ లేకుండ తెల్లారి పోవచ్చు నిజంగా ఈ రాత్రే ఏ మార్పూ లేకుండా తెల్లారిపోతే పులి బ్రతుకు తెల్లవారకపోతే, మూడవరోజున కూడ నే వేచి ఉండక తప్పదు నిరంజన్‌కి కూడ అవకాశా న్నివ్వక తప్పదు

నిరంజన్ నామిత్రుడే అంతేకాదు వేటలో కొద్దో గొప్పో మెలకువలు తెలిసినవాడు కాని రాంజీని మించిన ఘనుడని నలుగురిలో చెప్పకోవటం మాత్రం క్షంతవ్యం అని నేననుకోను ఇంతవరకూ ఏ 'మేన్ ఈటర్' ఈతని తుపాకీకి గురి కానప్పటికి అదృష్టం వరిస్తే ఈ 'మేన్ ఈటర్' ఈతని తుపాకి గుండుకు బలికాక తప్పదు ఈ అవకాశం అతనికి మాత్రం రాకూడదు నిరంజన్ రేపుదయం రెస్టుహౌసులో కాలు పెట్టక పూర్వమే ఈ రాత్రే నా రైఫిల్ పేలిన ధ్వని ఈ అడవిలో ప్రతిధ్వనించాలి .

''కాని 'ఈ అవకాశాన్ని నాకియ్యి' అని నిరంజన్ అడిగితే కాదనగలవా?''–చీకటిలోకి చూస్తున్న నన్నెవరో ప్రశ్నించారు నిజమే! నిరంజన్ నన్ను ప్రాధేయపడితే నేను కాదనలేను అంతవరకూ పోనక్కరలేదు చచ్చిపడి

రడే సిచ్చాను సుజాతా! నిన్ను నేను గాఢంగా ప్రేమించాను ప్రేమిస్తున్నాను కూడ కాని నీవు యింకొకరి నారాధించటం నేను సహించలేను''

ఇంక నేను వినలేకపోయాను నెమ్మదిగా మెట్లుదిగి అవుట్ హౌసువైపు వెళ్ళాను నే వెళ్ళేసరికి మా పనివాడు టీ తయారు చేస్తున్నాడు చల్లని నీళ్ళతో ముఖం కడుక్కుని యాంత్రికంగా టీ త్రాగి రైఫిల్ సందుకొని 'బెయిట్' ఉన్నవైపే బయలుదేరాను ముందుకు నడుస్తున్నానేగాని అతని మాటలు నా చెవుల్లో రింగు మంటునే ఉన్నాయి అన్యమనస్కంగానే నడుస్తూ బెయిట్ ఉన్నచోటుకు కొద్ది అడుగుల దూరంలో ఉన్న ఎత్తయిన బండ రాయిని సమీపించి ఆగిపోయాను ముందుకు అడుగు పడలేదు రాతిమీద కూర్చున్నాను నా జీవితం నా కళ్ళ ముందు కదిలింది

సుజాత నాకు బంధువుకాదు చుట్టమూ కాదు మాది ఒక కులము కాదు కాని మా రెండు కుటుంబాలు ఆంధ్ర రాష్ట్రానికి దూరంగా పర రాష్ట్రంలో ఉండిపచ్చిన కారణంగా, అక్కడ ఏర్పడిన పరిచయం బంధుత్వంకన్నా మిన్నదిగా ఏర్పడ్డ తరుణంలో సుజాతకుగాని నాకుగాని మా కులాలు గుర్తుకు రాలేదు వాళ్ళ సాంప్రదాయాలు ఆచారాలు వేరయినప్పటికీ అవి మా స్నేహానికడ్డురాలేదు కాని పెద్దయిన తరువాత మా కులాలు వేరన్న విషయాన్ని పెద్దలే గుర్తు చేశారు

నేను ఆటలలో మేటిగాడనే గాని నాకు చదువు అబ్బలేదు నాకన్నా నాలుగు సంవత్సరాలు చిన్నదైన సుజాత నాతో స్కూలు ఫైనల్లో వచ్చి చేరితే సంతోషించానేగాని, నా ఈడువాళ్ళు ఎంత ముందుకు వెళ్ళినదీ ఆలోచించలేదు ఆ రోజుల్లో కూడ ఎంతటి త్యాగానికైనా చేయాలనిపించేది ఆమె కోరిన దానిని దేనినైనా తెచ్చి ఆమె పాదాక్రాంతం చేయాలనిపించేది 'ఆమె కనిపిస్తే చాలు' అనిపించేది సుజాత కనిపించని రోజు నాకు దుర్దినం సుజాత మాటలు వినిపించనిరోజు నాకు యుగతుల్యం ఈ విధంగా మనసు ప్రవర్తించటాన్ని ఏమంటారో, ఏమనుకోవాలో నాకు తెలియలేదు సుజాత మనసు కూడ ఈ రకంగానే స్పందించేది

నా పరీక్ష పోయింది సుజాత ప్యాసు అయింది ఆనాడు నాకు తెలిసింది సుజాత కన్నా నేనెంత వెనుకబడి ఉన్నదీ చదువులోనే కాదు, కులంలోనేకాదు, ఆర్థికంగా కూడ ఆమె యింటి నౌకరు హోదాకు సరికానన్న విషయం నాకర్థమైన తరువాత, ఆ యింటిలో నన్ను పలుకరించి కూర్చోమనే వ్యక్తి సుజాత తప్ప మరెవరూ లేనప్పుడు, ఆకస్మాత్తుగ వారిలో యింతటి మార్పు ఎందుకొచ్చిందో అర్థంచేసికోలేని నేను, 'ఏ ప్రత్యేకతలూ లేని నన్ను, సుజాత ఎందుకంతగా అభిమానిస్తున్నదో తెలిసికోలేక తికమక పడ్డాను కంచుకోటలోనున్న సుజాతను చూడాలని, ఆమెతో మాటాడాలని నేను పడే తాపత్రయాన్ని అమ్మ గుర్తించి నా మనసును, ఆమెనుండి మళ్ళించటానికి ప్రయత్నాలు చేసింది అందులో ఒకటి గాఢమైన ప్రభావాన్ని చూపింది నా మీద నేను తలవంచక తప్పలేదు అమ్మ అంది

బాబూ! మీ నాన్నగారు బ్రతికున్న కాలంలో, మన ఆర్థిక పరిస్థితి యింత దిగజారనప్పుడు వాళ్ళు మనతో మనసుకు నచ్చినట్టు ప్రవర్తించినమాట వాస్తవమే కాని ఆయన పోయినతరువాత మన పరిస్థితి వారికర్థమైంది దూరంచేశారు మనలను అందుచేత యింతకాలం వాళ్ళ మనలో దేనిని చూచి అభిమానించారో అర్థంకావటం లేదూ! సుజాత కారుల్లోనూ, మేడల్లోనూ తిరిగే పిల్ల. సుజాతను ప్రేమించానని నీవు మొండిగా వాదించి, మీరు మూర్ఖంగా మా మాటల కాదని, మా కెవ్వరికీ తెలియని చోటుకు పోయి వివాహం చేసికున్నా, సుజాతకు ఏమి యిచ్చి పోషించగలవు ఆలోచించు ఏమంత పెద్ద ఉద్యోగస్థుడవని సుజాత నీ వెనుక రావాలి? ధనం మూలం అన్నింటికి అది నీ దగ్గరలేదు నీ వెందుకూ కొరగావు. డబ్బుంటే అన్నిలోపాలనదే కప్పిపుచ్చుతుంది అప్పుడు నీ చదువుగానీ, కులంగాని నీ ప్రేమకు అడ్డురావు యౌవ్వనంలోఉన్న నీకీ విషయాలు అర్థంకావు నీవు జాగ్రత్తగా ఆలోచించగలవు ప్రేమత్యాగాన్ని కోరుతుంది నీవు సుజాత సుఖాన్నికోరు సుజాత జీవితాన్ని కాపాడు'' అని

అమ్మమాటలు నాకర్థమయినాయి నేనేమీ మాటాడలేక పోయాను రాత్రంతా కన్నీరు మున్నీరుగా ఏడ్చాను గుండె తేలిక పడిన తరువాత ఒక నిర్ణయానికి వచ్చాను. 'డబ్బు సంపాదించుకుని వచ్చి నిన్ను పెళ్ళి చేసుకుంటాను' అని సుజాతకు చిన్న ఉత్తరం వ్రాసి అమ్మ తలదగ్గరుంచి వచ్చేశాను అమ్మ యిచ్చినదీ లేనిది, సుజాత ఉత్తరాన్ని చూచినదీ లేనిదీ నాకీనాటివరకూ తెలియదు

నే చదివిన చదువుకు నాకెక్కడా ఉద్యోగం దొరకలేదు కాని నా శరీరధారుఢ్యత, ఆటలలో ప్రావీణ్యత నాకు ఒక మిలటరీ ఆఫీసరు దగ్గర ఉద్యోగాన్ని తెచ్చిపెట్టాయి అతని వెంట తిరగటమే నా పని ఆ రోజుల్లోనే వేటయందాశక్తి ఏర్పడింది డబ్బు అందగానే అమ్మకు కొంత పంపాను వీలయినప్పుడల్లా పంపేవాడిని ఒక సంవత్సరంవరకూ సుజాత చేత నా ఉత్తరానికి జవాబు రాయించి పంపేది అమ్మ తరువాత ఉత్తరాలు రావటం మానేశాయి డబ్బు మాత్రం అమ్మకందినట్టు రసీదులు వచ్చేవి కోరి సుజాతను ఈ ఉద్యోగం నుండి ఎవరో తొలగించారని అర్థమైంది నాకు సుజాత నా కోసం వేచిఉంటుందని నా కెందుకో నమ్మకం ఉండేది అడవిలో తిరగటంలో, వేటలో, నాకు ఆకర్షణ కనిపించింది అడవుల్లో నిర్భయంగా తిరిగే వారం అతని దగ్గరనుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను అతని రికమెండేషన్‌మీదే మిలటరీలో ఉద్యోగం దొరికింది ఏడు సంవత్సరాల తరువాత డబ్బుతో తిరిగి వచ్చాను. కాని తిరిగివచ్చిన నాకేం మిగిలింది? అమ్మ రెండు సంవత్సరముల క్రితమే మరణించిందట మామయ్యే ఆమెను బూడిదచేశాడు అమ్మ పోయిన తరువాతే సుజాతకు వివాహమై పరాధీన అయింది నాకు మిగిలిందేదీ కనిపించలేదు ఏడ్వాలనిపించింది కాని ఏడుపు రాలేదు సుజాతను కలిసి నన్నుమరచిపొమ్మని చెప్పి అక్కడనుండి మకాం మార్చాను అనంతగిరిలో ఉండగా నిరంజన్‌తో నాకు పరిచయం కలిగింది విశాఖపట్నంలో మేము తరచుగా కలిసేవారం కాని అతనే సుజాత భర్త అని నాకు తెలియదు కాని తెలిసిన తరువాత మరి అక్కడా ఉండ మనసు కాలేదు. కాని వెర్రిఆశ సుజాతను చూడగలనని ఆ విధంగా నా మనసు పూర్వ పరిధిలోనే తిరగటం నాకు అశాంతి నిచ్చింది సుజాత ఎదురుగా ఉన్నంత కాలం, ఆనందం, బాధ, రెండు సమపాళ్లలో నన్ను బాధించసాగాయి. అందుచేత చాలమట్టుకు నా కాలాన్ని అరకు, అనంతగిరి అడవుల్లో గడుపసాగాను అక్కడ ఉన్నంతకాలం నాకెవరూ గుర్తుకొచ్చేవారు కారు

జీవితం ఒక రంగుల కల. కలకంటున్నంత



జనవరి నెలలో మద్రాసులో నృత్య ప్రదర్శన లిచ్చిన అమెరికా బృందం డాన్ వాగనర్ ట్రూప్ ప్రదర్శించిన మాచ్స్ అండ్ బవుండ్స్ నృత్యనాటికలో శాలీహెస్ మరియు కారెన్ లీవీ

